www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024

5

కాకినాడ

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ప్రజాశక్తి - గొల్లప్రోలు (పిఠాపురం)

108 అంబులెన్స్‌లో ఒక మహిళ మగబిడ్డకు జన్మ నిచ్చింది. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన కె.అచ్యుతాచక్రమ్మకు పురిటి నొప్పులు రావడంతో 108కి ఫోన్ చేశారు. గొల్లప్రోలుకు చెందిన అంబులెన్స్ వేరే కేసులో ఉండడంతో పిఠాపురం నుంచి వెళ్లిన అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేశామని, తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని, మెరుగైన వైద్యం కోసం పిఠాపురం ప్రభుత్వ తరలించినట్లు సిబ్బంది తెలిపారు.

పుట్టిన బిడ్డతో 108 సిబ్బంది

డ్రైవర్ల మెడపై హిట్, రన్ చట్టం..

- ప్రమాదాలకు డ్రైవర్లనే బాధ్యులను చేస్తే ఎలా
- కేంద్రంపై రవాణా కార్మికుల ఆగ్రహం
- నేడు ట్రాన్స్‌పోర్ట్ సమ్మెకు అంతా సన్నద్ధం

కాకినాడ రూరల్ పారిశ్రామిక వాడలో సమ్మెకు మద్దతుగా ప్రచారం చేస్తున్న పరిశ్రమల కమిటీ ప్రతినిధులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి సర్కార్ తీసుకొచ్చిన 'హిట్ అండ్ రన్' చట్టం డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారనుంది. ఊహించని విధంగా జరిగే ప్రమాదాలకు డ్రైవర్లనే బాధ్యులను చేస్తూ తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా శిక్షలతోపాటు, జరిమానాలను భారీ ఎత్తున వేసేలా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం విస్తరించాల్సి వుంది. కేంద్రం చేయాల్సిన వాటిని పక్కన పెట్టి అనుకోకుండా జరిగే ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడాన్ని ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తప్పు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే హిట్ అండ్ రన్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, ఇతర రవాణా కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మెను చేపడుతున్నారు.

కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో 10 టన్నుల కెపాసిటీ గల టిప్పర్, క్వారీ లారీలు 6 వేలు, 20 టన్నుల కెపాసిటీ గల మార్కెట్ లారీలు 3 వేలు ఉన్నాయి. ఒక్కో లారీకి డ్రైవర్, క్లినర్‌లు నలుగురు, యజమాని, దానిపై పనిచేసే కూలీలు మరో నలుగురు ఇలా 10 మంది వరకూ ఆధారపడుతుండగా సుమారు 95 వేల మంది ఈ రంగంపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. మూడు జిల్లాల్లో రావులపాలెం, జొన్నాడ, ఆత్రేయపురం మండలం అంకంపాలెం, పి.గన్నవరం, ముమ్మిడివరం, కాకినాడ, రాజమహేంద్రవరం, పిఠాపురం, చిత్రాడ, ప్రత్తిపాడు, తుని, ఏలేశ్వరం, పెద్దాపురం, సామర్లకోట తదితర మండలాల్లో లారీలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే 40 వేలు ఆటోలుండగా వీటిపై దాదాపు 50 వేలమంది ఆధారపడి ఉన్నారు. ఇవి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఉన్నాయి. అలాగే 407 మోడల్ గల వాహనాలు 2 వేలు ఉండగా 4 వేల మంది, సుమారు 2 వేలు గూడ్స్ ఆటోలుండగా వీటిపై ఆధారపడి 2 వేల మంది బ్రతుకుతున్నారు. ఇప్పటికే రవాణా రంగం కోలుకోలేని దెబ్బ తగిలి కొట్టుమిట్టాడుతుంది.

కొత్త చట్టంతో మరిన్ని చిక్కులు

వివిధ భారాలతో కోలుకోలేని దెబ్బకు గురైన రవాణా రంగం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విధానాల వలన మరింత కుదేలవుతుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం ప్రమాదాల్లో రెండు శాతంగా ఉన్న జాతీయ రహదారుల్లోనే 67 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల విస్తరణ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాల్సిందిపోయి హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకొచ్చి ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయాలని చూస్తోంది. దీనిని రవాణా రంగ కార్మికులంతా వ్యతిరేకిస్తున్నారు. జాతీయ రహదార్లపై ఎక్కడా డ్రైవర్లకు విశ్రాంతి సదుపాయం ఏర్పాటు చేయకుండా జాతీయ రహదారుల శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. డ్రైవర్లకు విశ్రాంతి లేని పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నేషనల్ పర్మిట్లు కలిగి రాష్ట్రాలు దాటివెళ్లే రవాణా వాహనాలకు ఇద్దరు డ్రైవర్లు ఉండాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం తొలగించడం కూడా ప్రమాదాలు పెరగడానికి కారణమవుతుందని డ్రైవర్లు, ఫెడరేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ 100 కిలోమీటర్లకు 28 యూటర్న్‌లను జాతీయ రహదారులపై ప్రభుత్వమే ఏర్పాటు చేయిస్తుండడం శోచనీయమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

విస్తృత ప్రచారం

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సమ్మె జయప్రదానికి గత కొన్ని రోజులుగా ప్రచారం చేస్తున్నారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా ఇప్పటికే సమ్మెకు సంబంధించిన ప్రచారం సాగింది. రవాణా రంగంలోని అన్ని రకాల కార్మికులకు సిఐటియు, ఇతర ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలను పంచి సమ్మె ఎందుకు చేస్తున్నామనే దానిపై ఇప్పటికే అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం వలన భవిష్యత్తులో కలిగే నష్టాలను వివరిస్తూ పలుచోట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట తదితర ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో కార్మికులకు అవగాహన కల్పించారు. కాకినాడ పోర్టులో ఉన్న పలు యాజమాన్యాలకు సమ్మెకు సంబంధించి నోటీసులు ఇచ్చి రవాణా రంగ కార్మికులను సమాయత్తం చేశారు.మొత్తంగా శుక్రవారం జరగనున్న ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమ్మెను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు రవాణా రంగ కార్మికులు సన్నద్ధమయ్యారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కుళాయి కనెక్షన్ పనుల పూర్తికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన ఇంటింటికి కుళాయి కనెక్షన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆర్‌డబ్ల్యుఎస్, జడిపి, సమగ్ర శిక్షా, డ్వామా, డిఆర్‌డిఎ శాఖల అధికారులతో జల్ జీవన్ మిషన్ పనులు, జగనన్న కాలనీలో తాగునీరు పైపులైన్ల పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందివ్వాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆ లక్ష్యాన్ని నెరవేర్చేవిధంగా జిల్లాలో చేపట్టిన పైపులైను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జెజెఎం, జగనన్న కాలనీలో పైపులైన్ల పనులు నిమిత్తం టెండర్ ద్వారా చేపట్టిన 51 పనులను కమ్యూనిటీ కాంట్రాక్టు వ్యవస్థ ద్వారా గ్రామ జల సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి పైపులైన్లు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 11 మంది సభ్యులు ఉన్న ఈ కమిటీ చేపట్టాల్సిన పనులపై జిల్లా స్థాయి కమిటీ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, జడిపి సిఇఒ ఎ.శ్రీరామచంద్రమూర్తి, డిఆర్‌డిఎ పిడి కె.శ్రీరమణి, డ్వామా పిడి ఎ.వెంకటలక్ష్మి, ఎస్ఎస్ఎ ఎస్ఇ వెంకటరాజు, జడ్‌పి ఎఒ ఎం.బుజ్జి బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌కు జెఎసి మద్దతు

ప్రజాశక్తి - కాకినాడ

ఫిబ్రవరి 16న జరుగుతున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమన్వయ కమిటీ(జెఎసి) పక్షాన ఎం.రాజశేఖర్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. క్వింటా ధాన్యానికి రూ.3400 ఇవ్వాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం, మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి కౌలు రైతును కేంద్ర ప్రభుత్వం గుర్తించి పిఎం కిసాన్‌లో చేర్చాలని, ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీని పెంపుదల చేయాలని, ఉపాధి హామీ పథకంలో ఏడాదిలో 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 కూలి ఇవ్వాలని, ప్రయివేటీకరణ విధానాలను విడనాడి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, ప్రతి కార్మికునికి రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, కులంతో సంబంధం లేకుండా రైతు భరోసా ఇవ్వాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధన కోసం శుక్రవారం జరుగుతున్న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

గుమ్మరేగులలో 'వరుపుల' పర్యటన

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని గుమ్మరేగుల గ్రామంలో స్థానిక సర్పంచ్ రాపర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు గురువారం పర్యటించారు. తొలుతగా రౌతులపూడి శివాలయం నుంచి గుమ్మరేగుల వరకూ 3 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి., శంఖవరం ఎంపిపి పర్వత రాజుబాబు, వైస్ ఎంపిపి తిరుమల రాయలు, ఎఎంసి చైర్మన్ భాస్కర్ బాబు, వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీలు, పులి మధు పాల్గొన్నారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పిఠాపురం

బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకుని వాటిని అరికట్టాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటరావు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక మహిళ మండల మహిళా సమైక్య భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ యువతులకు 18 సంవత్సరాలు, యువకులకు 21 సంవత్సరాల వివాహ వయస్సు అని తెలిపారు. ఈ వయసులోపు వివాహ చేస్తే దాన్ని బాల్య వివాహం కింద పరిగణించవచ్చన్నారు. ఇటువంటి వివాహాలు జరగడం ద్వారా ముఖ్యంగా ఆడపిల్లలు శారీరకంగానూ, మానసికంగానూ ఆర్థికంగానూ అనేక సమస్యలు ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహం వల్ల బాలికలు గర్భం దాల్చే సన్నద్ధత లేకపోవడంతో పుట్టబోయే బిడ్డకు తల్లికి ప్రాణహాని ఉందన్నారు. వివాహాల మూడు దశలో నిలుపుదల చేయవచ్చునని, పెళ్ళి చూపులు, పెళ్ళి సమయంలో, వివాహమైన రెండు సంవత్సరాలలోపు నిలుపుదల చేయవచ్చున్నారు. అలా నిలుపుదల చేయాలనుకుంటే 1098 లేదా 100కి ఫోన్ చేయాలన్నారు. పిల్లలు లేని వారికి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న దత్తత ఏజెన్సీ కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నిహారిక, డిఆర్‌డిఎ ఎపిఎం షాకినా ప్రియదర్శిని, విజయ, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న బాలల పరిరక్షణాధికారి వెంకటరావు

అర్హతే ప్రమాణికంగా ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి - కరప

అర్హతే ప్రమాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల స్థలాలను పంపిణీ చేసినట్లు ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. మండలంలోని నడకుదురు, గురజనాపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన 1285 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరప మండలంలో 6155, నడకుదురులో 695, గురజనాపల్లిలో 581 ఇళ్ల స్థలాలను పంపిణీ చేసామన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో గ్రామీణ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి తప్పిందన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచారన్నారు. గతంలో ఈ గ్రామాల్లోని పేదలకు కరపలోని సెంట్రల్ లే అవుట్‌లో పట్టాలు కేటాయించామన్నారు. సొంత గ్రామాల్లో పట్టాలు ఇవ్వాలని కోరడంతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన సాల్ట్ భూమిని తీసుకుని పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మేలు జరిగిందని భావిస్తేనే వైసిపికి ఓటు వేసి ఆశీర్వదించాలని లబ్ధిదారులను కోరారు. అనంతరం రూ.25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, రూ.40 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, ఎఎంసి చైర్మన్ కర్నాసుల సీతారామాంజనేయులు, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రెడ్డిపల్లి రమేష్, సర్పంచులు డేగల లలిత కుమారి, అనుసూరి శ్రీనివాసరావు, సాదే ఆశాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కురసాల కన్నబాబు

ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని సిపిఎం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఎన్నికల్లో దొంగడబ్బు, నల్లధనం విచ్చలవిడిగా ప్రవహిస్తుందని అధికార పార్టీలకు, పెట్టుబడిదారులు వారి ప్రయోజనాలు ప్రోత్సహించే అభ్యర్థుల కోసం ఈ డబ్బును వెదజల్లి ఓట్లు కొనుగోలు చేసి ప్రజా తీర్పును తలకిందులు చేస్తున్నారని అన్నారు. ఇదే నల్లడబ్బుతో ఓడిపోయిన పార్టీ ప్రతినిధులను కొనుగోలు చేసి ప్రభుత్వాలను సైతం తారుమారు చేస్తున్నారన్నారు. ఎన్నికల బాండ్లకు వ్యతిరేకంగా కోర్టులో సిపిఎం కూడా పిటిషన్ దాఖలు చేసిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో, ఎన్నికల ఖర్చులో పారదర్శకత ఉండాలని కోరుకున్న వారిలో సిపిఎం ముందు వరసలో ఉందన్నారు. ఈ తీర్పు నేపథ్యంలో ఎన్నికల బాండ్లను పూర్తిగా నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ కంపెనీ అయినా, ఏ వ్యక్తైనా ఎవరికి ఎంత డబ్బు ఇస్తున్నాడో, ఆ పార్టీ ఎంత ఖర్చు పెడుతుందో లెక్క ఉంటేనే నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకోగలమన్నారు. అధికార పార్టీ ప్రత్యేకించి మోడీ ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీలపైకి ఇడి, ఐటి వంటి సంస్థలను ప్రయోగించి వారి దగ్గరున్న డబ్బును లాక్కోవడం, తమ పార్టీ అభ్యర్థులు పెట్టే ఖర్చులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా వదిలేయడం జరుగుతుందని అన్నారు. అన్ని పార్టీలకు ఎన్నికల్లో ఖర్చు పెట్టేదానికి ఒకే విధమైన విధివిధానాలు ఉంటే ఎన్నికల సంస్కరణల్లో ఒక ముఖ్యభాగం పూర్తవుతుందన్నారు. ఆ దిశగా సుప్రీంకోర్టు కూడా చొరవ తీసుకుని నియమ నిబంధనలు రూపొందించాలని, ఎన్నికలలో ఖర్చులలో పారదర్శకత లోపించడం వల్ల శత కోటీశ్వరులు ప్రజా ప్రతినిధులుగా ఎంపికై తమకు అనుకూలమైన చట్టాలు చేసుకుంటున్నారని, ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఈ తీర్పును సిపిఎం స్వాగతి స్తోందన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్య కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఇఒ కెహెచ్.నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలో ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఒసి వర్గాలలోని పేద పిల్లలకు నివాస సమీప ప్రాంతంలో ఐబిసి, బిఎస్‌సి, ఐసిఎస్ఇ స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించేదుకు విద్యా శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని చెప్పారు. కావున షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ ద్వారా ప్రాథమిక వివరాలతో cse.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, లేదంటే విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత గ్రామ సచివాలయం, మండల విద్యా వనరుల కేంద్రం మరియు సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 25 నుంచి మార్చి 14 వరకూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

సంస్మరణ సభల్లో పలువురు నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీలో ఇటీవల మృతి చెందిన కౌన్సిలర్ నక్కా లలిత, మాజీ కౌన్సిలర్ పొడుగు చిట్టిబాబుల సంస్మరణ కార్యక్రమాల్లో పలువురు పాల్గొని నివాళులర్పించారు. గురువారం వారి వారి స్వగృహాల వద్ద సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పాల్గొని మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, వైసిపి నాయకులు మద్దాల శీను, ఆవాల లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

కొనసాగిన శానిటేషన్ వర్కర్ల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్(సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన గురువారం నాటికి 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మాతా శిశువిభాగం సెంటర్ నుంచి మెయిన్ గేట్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ తమ అందోళనను కొనసాగిస్తామని యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్, మహిళా నాయకురాలు బి. మంగతాయారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, చంద్రకళ, కుమారి, అరుణ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులు

పలు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ..'

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రాష్ట్రం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. గురువారం మండలంలోని కొమరగిరి పంచాయతీ పరిధిలోని ఆనందనగర్, నాగంపేట, చిన్నకలవల దొడ్డి, వెంకట్రాయపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలవుతాయని తెలిపారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని, ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి వారి కార్యకర్తలకే బటన్ నొక్కుకునే కార్యక్రమంలో సిఎం జగన్ మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన బ్రోచర్లను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అనిశెట్టి సత్యానందరెడ్డి, కటారి రాజబాబు, వెంకట పరమేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి బత్తుల చైతన్య రాజేష్‌కుమార్, రాయుడు శ్రీరాములు, వెంకటేశ్వరరావు, దొరబాబు, ఆనాల బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

చిరువ్యాపారికి లయన్స్ క్లబ్ సాయం

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన ఒక చిరువ్యాపారి చింతలపూడి మహాలక్ష్మికి అన్నవరం లైన్స్‌క్లబ్ ద్వారా గ్రైండింగ్ మిషన్‌ను గురువారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పంచాది గుర్రాజు, ప్రతినిధులు సునీత, డొంకాడ గిరి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

జిల్లాలో 65,472 హెక్టార్లలో వరి సాగు

ప్రజాశక్తి - పెద్దాపురం

జిల్లాలో 73,500 హెక్టార్లలో రబీ పంటలు సాగు చేస్తుండగా వీటిలో 65,472 హెక్టార్లలో వరి సాగవుతుందని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకట నరసింహారావు తెలిపారు. గురువారం మండలంలోని గోరింట, జె.తిమ్మాపురం గ్రామాల్లో రైతులతో కలిసి దాల్వా వరి చేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరిచేలకు చీడ పీడల తాకిడి తక్కువగా ఉందన్నారు. ఎక్కడా అగ్గితెగులు, ఎండాకు తెగులు సోకకుండా పంట ఆరోగ్యంగా ఉందన్నారు. కొంతమేర కాండం తొలుచు పురుగు ఆశించినట్టు గుర్తించామన్నారు. దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా ఎసిపేట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. చిరు పొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు బురద పదునులో చల్లి మరునాడు పలుచగా నీరు పెట్టాలన్నారు. ప్రస్తుతం వరి పిలకల దశలో ఉందని, రెండవసారి నత్రజని వేయాల్సిన రైతులు వెంటనే వేయాలని సూచించారు. దాళ్వా సాగులో నత్రజని ఎరువును యూరియా రూపంలో ఎకరాకు 156 కిలోలు వేయాలన్నారు. రెండవ విడత 50 కిలోలు, ఆఖరి విడత 50 కిలోలు, యూరియాను 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాస్‌తో కలిపి వేయడం వల్ల అధిక దిగుబడిలు సాధించవచ్చన్నారు.

రైతులతో కలిపి వరి పొలాల పరిశీలిస్తున్న వెంకట నరసింహారావు

ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - కాకినాడ

ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి జెఎసి పిలుపుమేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఎసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో చేసిన ధర్నాలో ఎపి జెఎసి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఎస్ఎల్, జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా 12వ పిఆర్‌సిలో 30 శాతం తగ్గకుండా వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి జెఎసి నాయకులు పేపకాయల వెంకటకృష్ణ, పాము శ్రీనివాస్, ఆర్‌వి.రమేష్, మోర్త శ్రీనివాస్, బి.మహేష్, కె.నగేష్, గోవింద రాజులు, తానీషా, గిరిధర్, మట్టపర్తి వెంకటేశ్వరరావు, సరెల్ల చంద్రరావు, కెవిఎస్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని పుల్లలపాడు వద్ద బుధ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకా రం..ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వాక సత్యనమ్మ(24) భర్త వాక రామకృష్ణ (35) సంవత్సరాలు బుధవారం వారి ఇంటి వద్ద నుంచి నల్లజర్ల పనిమీద వస్తూ ఉండగా నల్లజర్ల మండలం పుల్లలపాడు సమీపాలయం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న వారిని స్థానికుల సహకారంతో 108లో తాడేపల్లిగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సత్యనమ్మ మృతి చెందగా రామకృష్ణ ఆసుపత్రిలో మృతి చెందినట్లు నల్లజర్ల పోలీసులు తెలిపారు. దీనిపై నల్లజర్ల ఎస్‌ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్లజర్ల పోలీస్ స్టేషన్లో హిట్ అండ్ రన్ కేసు నమోదు చేయటం ఇదే మొదటిసారి అని ఎస్ఐ సురేష్ తెలిపారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

తనకు ఇవ్వవలసిన డబ్బులు అడిగి నందుకు ఒక మహిళను కొట్టి గాయపరిచిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని వసంతవాడకు చెందిన సిర్ర విజయలక్ష్మి అదే గ్రామానికి చెందిన తానేటి ప్రసన్నకు ఇటీవల కాలంలో కొంత బంగారం, డబ్బులు ఇచ్చింది. తీసుకున్న బంగారం, డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో విజయలక్ష్మి అతనిని నిలదీసింది. నీకు డబ్బులు ఎందుకివ్వాలంటూ ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. విజయలక్ష్మి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు

పెళ్లి కారుకి తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

వైజాగ్ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న పెళ్లి కారుకి తృటిలో ప్రమాదం తప్పింది. స్థానిక హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలోని రామవరం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వస్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ కారుని ఢీకొనడంతో పక్క భాగం ధ్వంసమైంది. కాగా ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని విద్యార్థి మరణం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మెహర్ బాబా ఆశ్రమ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కపిలేశ్వరపురం మండలం లోని అంగర గ్రామానికి చెందిన పడాల వీరమణి కంఠ(18) అలియాస్ అఖిల్ పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువు తున్నాడు. గురువారం తన స్నేహితునితో కలిసి మోటార్ సైకిల్‌పై మండపేట నుంచి ద్వారపూడి వైపు వెళ్తుండగా మెహర్ బాబా ఆశ్రమం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అఖిల్ లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని స్నేహితుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతునికి తండ్రి, తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. రామచంద్రపురం డిఎస్‌పి రామకృష్ణ, టౌన్ సీఐ అఖిల్ జామలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి గ్రామం, సత్య నాగలక్ష్మి నర్సరీ సమీపంలో పేకాట శిబిరంపై గురువారం దాడిచేసి ముగ్గురుని అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,100 నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, పాల్గొన్నా ఉపేక్షించ బోమని, చట్ట పరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పలు మోటార్ సైకిళ్ల దొంగతనానికి పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి బి.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 8న రామచంద్రపురం చర్చి కాంపౌండ్‌లో మోటార్ సైకిల్ దొంగతనానికి గురైందన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు. దీంతో పాటుగా ఇటీవల బైకులు చోరీలు అధికమయ్యాయాన్ని దృష్టి సారించామన్నారు. నిందితులు సలాది ఉదయసాయి, పెమ్మిరెడ్డి బాల వెంకట్, అమల దాసు నాగబాబు, కొప్పిశెట్టి దిలీప్ లు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో అంగీకరించినట్లు డిఎస్‌పి వివరించారు. వీరు వద్ద నుంచి మొత్తం 17 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వాటి విలువ రూ.11 లక్షల 45 వేలు ఉంటుందని అంచనా వేశారు. 17 బైకులు రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, సామర్లకోట, యానం, రాయవరం, అంగర, మండపేట, ప్రాంతాల్లో దొంగిలించినవిగా పోలీసులు గుర్తించారు. ఈ సమావేశంలో రామచంద్రపురం సిఐ పి.దొరరాజు, ఎస్ఐ సురేష్‌బాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సీతానగరంలో జనసేన ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా జనసేన పార్టీ కృషి చేస్తుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర అన్నారు. గురువారం మండలంలోని సీతానగరంలో జనం కోసం జనసేన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనసేన పార్టీ నుంచి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని, ప్రజలు తనకు అండగా నిలవాలని కోరారు. గత ఎన్నికల్లో ఓటమి చెందినా వెనకడుగు వేయకుండా నాటి నుంచి 'జనం కోసం జనసేన' కార్యక్రమం ద్వారా తిరుగుతూ నియోజకవర్గంలోని ఒక లక్షా ఇరవై ఐదు వేల కుటుంబాలను 4 సార్లు కలవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తమ ఇంట్లో బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో విజయవాడకు జెఎసి పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 18న చలో విజయవాడకు పిలుపునిచ్చినట్లు జిల్లా ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఐక్య కార్యాచరణ సమితి, ఎపి జెఎసి చైర్మన్ జి.రామ్మోహన్ రావు తెలిపారు. స్థానిక ఎన్జీఒ హోమ్‌లో ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర నాయకులు రవిపిమర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి18 న విజయవాడలో జరగనున్న ఓట్ ఫర్ ఒపిఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం కార్యక్రమం యొక్క పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బాషా,వెంకటేశ్వరరావు, అలీమ్, వెంకటకృష్ణ, మూర్తిబాబు, వెంకటరావు, సత్తిరాజు, సుబ్బరాజు, మొర్ల శ్రీనివాస్, ప్రదీప్, మూర్తి, చలపతి, వెంకటరావు, సుబ్బారావు, బాపిరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్జిఒ సంఘం నాయకులు

సాధారణ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణంలో ఇవిఎంలు అమర్చేందుకు రూపొందించిన రేఖల నమూనాను కలెక్టర్ పరిశీలించారు. ఇవిఎం, వివిప్యాట్ స్టోరేజ్ చేసేందుకు రేఖల కొలతల వివరాలు, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్స్, కౌం టింగ్ సెంటర్లను స్థానిక జెఎన్‌టియులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లకు అవసరమైన సివిల్ పనులు ఇవిఎం స్టోరేజ్ రేఖలు ఎంపిక చేసి టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రోరల్ రోల్ సంబంధించి ప్రతిపాదన జిల్లాస్థాయిలోను, అన్ని నియోజక వర్గాల్లో ఇఆర్ఓలు ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లాలో పారదర్శకతతో, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తొలుత ఇవిఎం, వివిప్యాట్ స్టోరేజ్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాట్ల ప్రోగ్రెస్‌పై రోడ్ల భవనాల శాఖ, ఎన్నికల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ ఎం.హరిప్రసాద్‌బాబు, ఎన్నికల డిటి ఎం.జగన్నాథం, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఇనుము రేఖలను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యం

ప్రజాశక్తి - సామర్లకోట

రానున్న ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యం కావాలని పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి సునీల్ పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం పెద్దాపురం నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ తనకు కాకినాడ పార్లమెంట్ టికెట్ ఖరారు చేసి తన పరిధిలో ఉన్న నియోజక వర్గాల్లో పార్టీ విజయం బాధ్యతను అప్పగించారని తెలిపారు. ఇప్పటికే ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో పర్యటించానని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో ఓటర్లకు ఇచ్చే రెండు ఓట్లును వైసిపికి వేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దవులూరి దొరబాబు మాట్లాడుతూ అందరికీ ఇష్టుడైన సునీల్ ఆ దఫా అత్యధిక ఆధిక్య తతో విజయం సాధిస్తారని అన్నారు. అందుకు కార్యకర్తలు, నాయకులు కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్లు గంగిరెడ్డి అరుణ, బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోసెస్, గోకిన సునీత్రా దేవి, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు మద్దాల శ్రీను, పాల్గొన్నారు.

ఖోఖో చాంపియన్ షిప్ గోడపత్రిక ఆవిష్కరణ

స్థానికంగా జరగనున్న అంతర జిల్లాల సీనియర్స్ మహిళల ఖోఖో ఛాంపియన్ షిప్ క్రీడల గోడ పత్రికను చలమలశెట్టి సునీల్, దవులూరి దొరబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు అత్యంత ప్రతిభతో జాతీయ స్థాయి పోటీల్లో సైతం విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న చలమలశెట్టి సునీల్

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - కరప

రాష్ట్రంలోని ప్రతీ కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు ఎం.రాజ శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. క్వింటా ధాన్యానికి రూ.3400 ఇవ్వాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం, మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలి, ప్రతి కౌలు రైతును కేంద్ర ప్రభుత్వం గుర్తించి పిఎం కిసాన్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీ పెంచి తక్కువ ధరకే ఎరువులు ఇవ్వాలని కోరారు. ప్రయివేటీకరణ విధానాలను విడనాడి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, ప్రతి కార్మికునికి రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కులంతో సంబంధం లేకుండా రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

వలసపాకలు రైతులతో మాట్లాడుతున్న రాజశేఖర్

నేడు రైతుల ట్రాక్టర్ల ర్యాలీ

ప్రజాశక్తి - కాజులూరు

నేడు జరుగుతున్న రైతుల ట్రాక్టర్ల ర్యాలీ విజయవంతం చేయాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి వల్లి.రాజబాబు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని కాజు లూరు, దుగ్గుదురు, కుయ్యేరు, కోలంక పల్లిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిట్టుబాటు ధర కోసం, వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతు పోరాటానికి కేంద్రం దిగివచ్చిం దన్నారు. రైతులను క్షమాపణ కోరిన ప్రధాన మంత్రి మోడీ రైతుల డిమాండ్లను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీల కోసం నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు కాజులూరు ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి ట్రాక్టర్ల ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం కేంద్ర కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూలిలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నందికోళ్ల సత్తిబాబు, బోండా ప్రసాద్, యాళ్ళ సత్యనారాయణ, దెంగేటి నారాయణ, వాసంశెట్టి అప్పన్న పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలంటూ నినాదాలు చేస్తున్న రైతులు, కూలీలు

టిటిడి ఇచ్చిన రూ.2 కోట్లు ఏమయ్యాయి : వనమాడి

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి టిటిడి ఇచ్చిన రూ.2 కోట్లు ఏమయ్యాయని మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాకినాడ నగరంలో ప్రజల సొమ్ముని బాండ్ల పేరుతో దోచుకోవడం తిరిగి పూజల పేరుతో క్రతువులు నిర్వహించడం ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. గతంలో సురేష్‌నగర్ పార్కులో బాండ్ల పేరుతో కొట్టివేసిన రూ.160 కోట్లు, అలాగే సబ్ స్టేషన్ నిర్మాణం పేరుతో కొట్టేసిన రూ.250 కోట్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు పూజల పేరుతో క్రతువులు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులను నగర అభివృద్ధికి తీసుకురాకుండా కార్పోరేషన్ సొమ్మును దోపిడీ చేస్తున్నారన్నారు. కాకినాడలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి టిటిడి రూ.2 కోట్లు కేటాయించిందని ప్రకటించిన ద్వారంపూడి నేడు తన సొంత నిధులు రూ.4 కోట్లతో నిర్మిస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుజ్జు లక్ష్మణరావు, ఎంఎ తాజుద్దీన్, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కొండబాబు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

మండలంలోని ఆనూరు విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఇఇ ఎపిఇపిడిసిఎల్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల ఈనెల శుక్రవారం ఉద యం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట ల వరకు మండల పరిధిలోని కొండపల్లి, వాలుతిమ్మాపురం, ఆనూరు గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. అలాగే పిఠాపురం మండలంలో విద్యుత్ లైన్ల మరమ్మతులో భాగంగా శుక్రవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎపిఎస్‌డిఎస్.ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11కెవి దత్తాత్రేయ ఫీడర్‌పై గల ఉప్పాడ సెంటర్, రైల్వేస్టేషన్ రోడ్, పుల్లయ్య కాలువ, శీష్టి కర్ణల వీధి, వెంకటేశ్వర థియేటర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తామన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - సామర్లకోట

సంత మార్కెట్లో నిర్మించ నున్న రామాలయ నిర్మాణం పనులకు గురువారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అశాంతి నెలకొని ఉందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శ భావాలను ఆచరించాలన్నారు. ఆలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని తెలిపారు. ఐకమత్యంతో కలిసి ఆలయ నిర్మాణానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యార్లగడ్డ చిన్ని, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి,కంటే జగదీష్‌మోహన్, గొల్తి సత్యనారాయణ, ఆలయ నిర్వహణ కమిటీ నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, అనసూరి ప్రసాద్, పెంటా శ్రీను, దేవగిరి బుజ్జి పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

కల్వర్టు పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్లో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న ఈ డ్రైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ కో- ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, వైసిపి నాయకులు ఎర్రా రాంబాబు, కంపర భద్రరావు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ పథకాలను అందిస్తూ లబ్ధిదారులకు అందిస్తూ ఉత్తమ సేవలందిస్తున్నందుకే ప్రభుత్వం అవార్డులను అందిస్తుందని కలెక్టర్ డాక్టర కృతికా శుక్లా అన్నారు. వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో వాలంటీర్ల అభినందన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11,877 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవ రత్నా, సేవా వజ్ర అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సేవా మిత్ర అవార్డు కింద 11,691 మందికి రూ.15 వేల చొప్పున, సేవ రత్న కింద 152 మందికి రూ.30 వేలు, సేవా వజ్ర క్రింద జిల్లాలో 34 మందికి రూ.45 వేలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు మాట్లాడుతూ వాలంటీర్లు అందించిన సేవలకు గుర్తుగా సిఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా వాలంటీర్లు అందరూ ఉత్తమ సేవలో అందించి ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, జడ్‌పి సిఇఒ రామ్‌గోపాల్, డిఎల్‌డిఒలు పి.నారాయణమూర్తి, కెఎస్‌ఎన్‌వి.ప్రసాదరాజు పాల్గొన్నారు.



వాలంటీర్‌కు నగదు బహుమతిని ఇస్తున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

నేటి గ్రామీణ బంద్‌కు సమాయత్తం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నేడు జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కార్మిక సంఘాల నాయకులు ఇంద్రపాలెం, చీడిగ గ్రామాల్లో వివిధ సంస్థలకు, వ్యాపార సంఘాలకు ముందస్తు వినతి పత్రాలు ఇచ్చాయి. సిఐటియు నాయకులు సిహెచ్.విజయ్‌కుమార్, అంకం సుబ్రహ్మణ్యం నాయకత్వంలో కార్మిక సంఘాల బృందం సచివాలయాలకు, బ్యాంక్, పోస్టల్, విద్యా సంస్థలకు, వ్యాపార సంఘాలకు ఈ మేరకు విజ్ఞాపనలు అందించారు. గ్రామీణ ప్రజల భవిష్యత్ కోసం, వ్యవసాయ రంగం శ్రేయస్సు కోసం, రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు సాధన కోసం జరుగుతున్న భారత్ గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు.

మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాము

ప్రజాశక్తి - జగ్గంపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే మద్దతు ధరకు చట్టబద్ధత సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరోతి శివగణేష్ తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ప్రకటించిన మద్దతు ధరకు చట్టబద్ధత హామీ రైతుల పాలిట వరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై కిసాన్ జై జవాన్ నినాదానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించడంతో దేశవ్యాప్తంగా రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారన్నారు. ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రైతులు తలపెట్టిన భారత్ గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో శ్రీవత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, గుర్రాల రత్నాజీరావు, బుద్ధ ఎత్తిరాజులు పాల్గొన్నారు.

మర్రిపాకలో వైసిపి ఆత్మీయ సభ

వైసిపి ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నరసింహం

ప్రజాశక్తి - జగ్గంపేట

వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు కూటమిగా వచ్చిన వైసిపిని ఏమీ చేయలేవని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నరసింహం అన్నారు. గురువారం మండలంలోని మర్రిపాకలో జరిగిన వైసిపి ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ నా మీద నమ్మకం ఉంచి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించారనీ, నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే జగన్ మరోసారి సిఎం అవుతారన్నారు. జగన్‌ను మరోసారి సిఎంని చేస్తే మీ కోసం మరో 124 సార్లు బటన్ నొక్కుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగతా ఆనందరావు, నాయకులు ఒమ్మి రఘురామ్, తోట రాంజీ, అత్తులూరి సాయిబాబు, గ్రామ నాయకులు జి.సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి గీత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పాలన జరుగుతుందని ఎంపి వంగా గీత అన్నారు. మండలంలోని ఉప్పాడ శివారు సూరాడపేటలో గురువారం రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా జీవించాలన్నా లక్ష్యంతోనే ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. ఉప్పాడ మత్స్యకారులకు జియోట్యూబ్ నిర్మించి రక్షణ కల్పించామని, అన్ని వసతులు కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనాల సుదర్శన్, వైస్ ఎంపిపి చెట్టుబత్తిన సురేష్‌కుమార్, వైసిపి నాయకులు కారే శ్రీనివాసరావు, డాక్టర్ చల్లా ప్రభాకర్‌రావు, సర్పంచ్ ఉమ్మిడి మేరీ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయ అధికారి వారి కార్యాలయము
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన దీ. 16-02-2024

శ్రీ భట్లంకి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్, అదనపు జె.ఎఫ్.సి.ఎమ్. కోర్టు, అమలాపురం, మీరు స్పెషల్ మొబైల్ జె.ఎఫ్.సి. మేజిస్ట్రేట్ కోర్టు, కాకినాడ నందు పనిచేయుచున్న కాలంలో మూడు సంవత్సరములు పైచిలుకు విధులకు గైరుహాజరు అయినందున మీ మీద డి.ఇ. ఫైల్ నెంబర్ 01/2021 నందు శాఖాపరమైన విచారణ జరిపి 31-01-2024 ఉత్తర్వులు ప్రకారము మిమ్ములను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించి ఉన్నారు. కావున మీకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

రాయుడు బ్రహ్మానందం (లేటు) గారి కుమారుడు రాయుడు చంద్రకుమార్, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, డోర్ నెంబర్ 12-4-6 నివాసినైన నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు,

విశాఖపట్నం సబ్బవరం సబ్ డివిజన్ గుల్లేపల్లి గ్రామం తాలూకు మెట్టు సర్వే నెం. 81/1, 5, 6, 7, 10 to 13 మరియు సర్వే నెం. 83/1 to 5లో చెందిన నెం. 68 ప్లాటు స్థలం చెందిన అనగా 200 చ॥గ॥ 168 చ॥మీ॥ విస్తీర్ణం గల ఆస్తి దస్తావేజులు దివి. 10-2-2024న నా యింటి నుండి అనగా ఆర్యాపురం నుండి దేవీచౌక్‌నకు నేను నా మోటారు సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

రాయుడు చంద్రకుమార్
S/o. బ్రహ్మానందం (లేటు), డోర్ నెం.12-4-6
ఆర్యాపురం, పూజా ప్లాజా అపార్టుమెంటు
ఫ్లాట్ నెం. టి1, రాజమహేంద్రవరం
సెల్: 9848179154

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, కడియపులంక గ్రామానికి చెందిన బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి), భర్త: బచ్చు శ్రీనివాస్ (లేటు) అను నాకు, సదరు జిల్లా కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామం సర్వే నెంబర్లు 459/4ఏ, 4సి లలో గల 38 సెంట్లు భూమికి సంబంధించిన 3126 మరియు 3121 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు కడియపులంక నుండి కడియం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు క్రింది చిరునామాలో సంప్రదించాలని కోరుతున్నాము.

బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి)
డోర్ నెం. 9-36, కడియపులంక,
కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 93907 08706

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
E.P. No. 676 of 2020 in
ARC No. 31 of 2014

Between:
M/s. Shriram City Union Finance Ltd., Razole Branch, rep. by its Regional Manager cum GPA Sri. D.Ram Mohan. ...D.Hr
Vs
Undapalli Rama Krishna & Others ...J.Drs

2nd J.Dr: Undapalli Varalakshmi, W/o. Rama Krishna, D.No. 1-18, Near Cheruvu, Kesavadasupalem, Sakhinetipalli Mandal.

The above named D.Hr company has instituted the above EP against you, and the same stands posted to **27-02-2024 at 10.30** AM for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble court//

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram
Cell: 9848344577

Amalapuram
Dt.12-02-2024

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.
M.V.O.P. No. 45/2022

Between:
1. Sri. Sankavarapu Venkatesh ...Petitioner
AND
1. Sri. Baladev Uraon and Others ...Respondents

Notice to 1st and 2nd Respondents

1st Respondent:
Baladev Uraon, S/o. Ramdular Oran, aged 31 years, Male, Hindu, Driver of Lorry bearing No. KL 01 AF 8311, R/o. Ward No-5, Husaru Post, Kariwadih Post, Kharunundhi Bhaluhi, Jharkhand.

2nd Respondent:
Gunasekaran Sundreswaran, S/o. Sundreswaran, aged 40 years, Male, Hindu, Owner of Lorry bearing No. KL 01 AF 8311, R/o. D.No. 7-10-7, Auto Nagar, Rajahmundry, E.G.Dt.,

In the above matter you are the 1st and 2nd Respondents and for your appearance the case was posted **to 18-03-2024.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court at 10.30 A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)

KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
Cell: 9440130579

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 269/2023

Between:
1. Maharaja Marketing, Represented by its Proprietor Mr. Rajput Ajitpal Singh Deora, Son of Ganapathi Sing Deora
2. Mr. Rajaput Ajitpal Singh Deora ...Plaintiffs

AND

1. M/s. Somsu Marketing Pvt. Ltd., C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
2. Gudimetla Sarath, rep. by its Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
3. Natarajan Raja Gopalan, rep. by its Managing Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal. ...1, 2, 3 Defendants

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున దీ. 06-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.భరణికుమార్
ఎ.సాయికిరణ్‌కుమార్
అడ్వకేట్స్, రాజమండ్రి

రాజమండ్రి
16-2-2024